భయపడుతూ నిలబడి నమా'జు చదువుతున్నాడు, అని అంటాడు. 2వ వ్యక్తి దైవమార్గంలో పోరాడుతూ తన మిత్రులతో పాటు ఓడిపోయి, పారిపోవడంలో ఉన్న పాపాన్ని గురించి ఆలోచించి, తిరిగి వచ్చి మళ్ళీ పోరాడటంలో గల పుణ్యాన్ని గురించి ఆలోచించి తిరిగి శత్రువులతో పోరాడుతూ వీరమరణం పొందుతాడు. అల్లాహ్‌ (త) దైవదూతలతో నా ఈ దాసుణ్ణి చూడండి, నా దగ్గరున్న స్వర్గం పొందటానికి, నా దగ్గరున్న నరకశిక్షకు భయపడి తనరక్తాన్ని చిందించి వీరమరణం పొందాడు,' అని అంటాడు." (షర్'హుస్సున్నహ్‌)

అంటే తహజ్జుద్‌ నమా'జు చదివేవారి పట్ల, దైవమార్గంలో వీర మరణం పొందినవారి పట్ల అల్లాహ్‌ చాలా సంతోషిస్తాడు.

### మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

١٢٥٢ - [ ١٢ ] ( صحيح ) (٣٩٣/١)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: حُدِّثْتُ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "صَلَاةُ الرَّجُلِ قَاعِدًا نِصْفُ الصَّلَاةِ". قَالَ: فَأَتَيْتُهُ فَوَجَدْتُهُ يُصَلِّيْ جَالِسًا فَوَضَعْتُ يَدِيْ عَلَى رَأْسِهِ. فَقَالَ: "مَالَكَ يَا عَبْدَ اللهِ بْنِ عَمْرٍو؟" قُلْتُ: حُدِّثْتُ يَا رَسُوْلَ اللهِ أَنَّكَ قُلْتَ: "صَلَاةُ الرَّجُلِ قَاعِدًا عَلَى نِصْفِ الصَّلَاةِ". وَأَنْتَ تُصَلِّيْ قَاعِدًا قَالَ: "أَجَلْ وَلَكِنِّيْ لَسْتُ كَأَحَدٍ مِّنْكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

1252. (12) [1/393-దృఢం]

'అబ్దుల్లాహ్‌ బిన్‌ 'అమ్ర్‌ (ర) కథనం: నాకు ఇలా తెలియ పరచటం జరిగింది: ప్రవక్త (స) ప్రవచనం, "శక్తి ఉండి కూడా, అకారణంగా కూర్చొని నమా'జు చదివితే, సగం పుణ్యం లభిస్తుంది." నేను ఒకసారి ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. అప్పుడు ప్రవక్త (స) కూర్చొని నమా'జు చదువు తున్నారు. ఆశ్చర్యంగా నేను ప్రవక్త (స) తలపై చేయి పెట్టాను. దానికి ప్రవక్త (స), ఓ 'అబ్దుల్లాహ్‌ బిన్‌ 'అమ్ర్‌! ఏం చేస్తున్నావు,' అని అడిగారు. దానికి నేను, ప్రవక్తా! మీ 'హదీసు', "కూర్చొని చదివితే సగం పుణ్యం లభిస్తుందని నాకు తెలియపర్చటం జరిగింది. మరి మీరు కూర్చొని చదువు తున్నారు'' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స) 'అవును, నిజమే కాని నేను మీలాంటివాణ్ణి కాను' అన్నారు.[306] (ముస్లిమ్‌)

306) వివరణ-1252: అకారణంగా కూర్చొని చదివితే సగం పుణ్యం లభిస్తుంది. కాని ప్రవక్త (స)కు పూర్తి పుణ్యం లభి స్తుంది. ఇది ప్రవక్త (స) ప్రత్యేకతల్లో ఒకటి.

١٢٥٣ - [ ١٣ ] ( صحيح ) (٣٩٣/١)

وَعَنْ سَالِمِ بْنِ أَبِيْ الْجَعْدِ قَالَ: قَالَ رَجُلٌ مِّنْ خُزَاعَةَ: لَيْتَنِيْ صَلَّيْتُ فَاسْتَرَحْتُ فَكَأَنَّهُمْ عَابُوْا ذَلِكَ عَلَيْهِ فَقَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَقِمِ الصَّلَاةَ يَا بِلَالُ أَرِحْنَا بِهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1253. (13) [1/393-దృఢం]

సాలిమ్‌ బిన్‌ అబిల్‌ జ'అద్‌ (ర) కథనం: 'ఖు'జా'అ తెగకు చెందిన ఒక వ్యక్తి, 'నేను నమా'జు చదివితే, ఎంతో సుఖంగా ఉంటుంది' అని అన్నాడు. ప్రజలు అది విని చీవాట్లు పెట్ట సాగారు. అప్పుడావ్యక్తి నేను ప్రవక్త (స)ను "ఓ బిలాల్‌! నీవు తక్‌బీర్‌ పలికితే నేను నమా'జు చదివి శాంతి సుఖాలను పొందుతాను. ఎందుకంటే నాకు నమా'జు ద్వారా సుఖం ప్రాప్తిస్తుంది" అని పలకటం విన్నాను అని అన్నాడు. (అబూ దావూద్‌)

=====

## ٣٥ - بَابُ الْوِتْرِ

## 35. విత్ర్‌ నమా'జు

విత్ర్‌ అంటే బేసి సంఖ్య రకాతులను అంటారు. ఉదా: 1, 3, 5, 7, 9. దీన్ని నమా'జులన్నీ చదివిన తర్వాత చదవాలి. దీన్ని రాత్రి చివరి భాగంలో ఆచరించటం ఉత్తమం. అప్పుడు లేవలేమని భయం ఉన్నవారు ఇషా విధి, సున్నతుల తర్వాత చదువుకోవచ్చును. రాత్రి చదవలేనివారు ఫజ్ర్‌కు ముందు చదువుకోవాలి. దీన్ని గురించి ప్రత్యేకంగా బోధించడం జరిగింది. అకారణంగా దీన్ని వదలకూడదు. ఇది సున్నతె ముఅ'క్కదహ్‌. ఇది తప్పనిసరి (విధి) కాదు. విత్ర్‌ 1 లేదా 3 లేదా 5 లేదా 7 లేదా 9 రకాతులు చదవాలి. ఒక్కోసారి 1, ఒక్కోసారి 3, ఒక్కోసారి 5, ఒక్కోసారి 7 చదవాలి. 3 లేదా 5 రకాత్‌లు ఒకే సలామ్‌తో చదవాలి. 7 లేదా 9 చదివితే 1 రకాత్‌ మిగిల్చి రెండేసి రకా'త్‌ల తర్వాత కూర్చొని చివరగా ఒక రకా'త్‌ చదివి సలామ్‌ పలకాలి. వీటన్నిటిలో చివరి రకా'త్‌లో రుకూ తర్వాత రెండు చేతులను ఎత్తి దు'ఆయె ఖునూత్‌ చదవాలి.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٢٥٤ - [ ١ ] ( متفق عليه ) (٣٩٤/١)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ اللَّيْلِ مَثْنَى مَثْنَى فَإِذَا خَشِيَ أَحَدُكُمُ الصُّبْحَ صَلَّى رَكْعَةً وَاحِدَةً تُوْتِرُ لَهُ مَا قَدْ صَلَّى".

1254. (1) [1/393-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "రాత్రి నమా'జు రెండేసి రకాతులు. మీలో ఎవరైనా ఉదయం అవబోతుందని ఆందోళనచెందితే 1 రకా'త్ చదువు కోవాలి. అంతకు ముందు చదివిన నమా'జును అది బేసిగావిత్ర్‌గా మార్చివేస్తుంది.[307] (బు'ఖారీ, ముస్లిమ్)

١٢٥٥ - [ ٢ ] ( صحيح ) (٣٩٤/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْوِتْرُ رَكْعَةٌ مِّنْ آخِرِ اللَّيْلِ". رَوَاهُ مُسْلِمٌ.

1255. (2) [1/394-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి చివరి భాగంలో విత్ర్ ఒక రకా'త్." (ముస్లిమ్)

١٢٥٦ - [ ٣ ] ( متفق عليه ) (٣٩٤/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ مِنَ اللَّيْلِ ثَلَاثَ عَشْرَةَ رَكْعَةً يُوْتِرُ مِنْ ذَلِكَ بِخَمْسٍ لَّا يَجْلِسُ فِيْ شَيْءٍ إِلَّا فِيْ آخِرِهَا".

1256. (3) [1/394-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి 13 రకా'తులు చదివేవారు. వీటిలో విత్ర్ 5 రక'అత్‌లు ఉండేవి. వీటిలో కేవలం చివరి రకాత్‌లో కూర్చునే వారు.[308] (బు'ఖారీ, ముస్లిమ్)

١٢٥٧ - [ ٤ ] ( صحيح ) (٣٩٤/١)

وَعَنْ سَعْدِ بْنِ هِشَامٍ قَالَ: انْطَلَقْتُ إِلَى عَائِشَةَ فَقُلْتُ يَا أُمَّ الْمُؤْمِنِيْنَ أَنْبِئِيْنِيْ عَنْ خُلُقِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَتْ: أَلَسْتَ تَقْرَأُ الْقُرْآنَ؟ قُلْتُ: بَلَى. قَالَتْ: فَإِنَّ خُلُقَ نَبِيِّ اللهِ صلى الله عليه وسلم كَانَ الْقُرْآنَ. قُلْتُ: يَا أُمَّ الْمُؤْمِنِيْنَ أَنْبِئِيْنِيْ عَنْ وِتْرِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَتْ: كُنَّا نُعِدُّ لَهُ سِوَاكَهُ وَطَهُوْرَهُ فَيَبْعَثُهُ اللهُ مَا شَاءَ أَنْ يَّبْعَثَهُ مِنَ اللَّيْلِ فَيَتَسَوَّكُ وَيَتَوَضَّأُ وَيُصَلِّيْ تِسْعَ رَكْعَاتٍ لَا يَجْلِسُ فِيْهَا إِلَّا فِي الثَّامِنَةِ فَيَذْكُرُ اللهَ وَيَحْمَدُهُ وَيَدْعُوْهُ ثُمَّ يَنْهَضُ وَلَا يُسَلِّمُ فَيُصَلِّي التَّاسِعَةَ ثُمَّ يَقْعُدُ فَيَذْكُرُ اللهَ وَيَحْمَدُهُ وَيَدْعُوْهُ. ثُمَّ يُسَلِّمُ تَسْلِيْمًا يُسْمِعُنَا ثُمَّ يُصَلِّيْ رَكْعَتَيْنِ بَعْدَمَا يُسَلِّمُ وَهُوَ قَاعِدٌ فَتِلْكَ إِحْدَى عَشْرَةَ رَكْعَةً. يَابُنَيَّ فَلَمَّا أَسَنَّ صلى الله عليه وسلم وَأَخَذَ اللَّحْمَ أَوْتَرَ بِسَبْعٍ وَصَنَعَ فِي الرَّكْعَتَيْنِ مِثْلَ صَنِيْعِهِ فِي الْأُوْلَى فَتِلْكَ تِسْعٌ. يَا بُنَيَّ وَكَانَ نَبِيُّ اللهِ صلى الله عليه وسلم إِذَا صَلَّى صَلَاةً أَحَبَّ أَنْ يُّدَاوِمَ عَلَيْهَا وَكَانَ إِذَا غَلَبَهُ نَوْمٌ أَوْ وَجَعٌ عَنْ قِيَامِ اللَّيْلِ صَلَّى مِنَ النَّهَارِ ثِنْتَيْ عَشْرَةَ رَكْعَةً وَلَا أَعْلَمُ نَبِيَّ اللهِ صلى الله عليه وسلم قَرَأَ الْقُرْآنَ كُلَّهُ فِيْ لَيْلَةٍ. وَلَا صَلَّى لَيْلَةً إِلَى الصُّبْحِ. وَلَا صَامَ شَهْرًا كَامِلًا غَيْرَ رَمْضَانَ. رَوَاهُ مُسْلِمٌ.

1257. (4) [1/394-దృఢం]

స'అద్ బిన్ హిషామ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) వద్దకు వెళ్ళాను. ఓ విశ్వాసుల మాతృ మూర్తి! ప్రవక్త (స) సద్గుణాల గురించి వివరించండి, అని విన్నవించుకున్నాను. దానికి 'ఆయి'షహ్ (ర), 'నీవు ఖుర్ఆన్ చదవలేదా?' అని అడిగారు. నేను 'అవును, చదివాను' అని అన్నాను. దానికి 'ఆయి'షహ్ (ర), 'ప్రవక్త (స) సద్గుణాలు ఖుర్ఆన్‌లో ఉన్నాయి' అని అన్నారు. అంటే, ఖుర్ఆన్‌లో ఉన్న సద్గుణా లన్నింటినీ ప్రవక్త (స) ఆచరించేవారు. ప్రవక్త (స) సద్గుణాలను చూడాలనుకుంటే, ఖుర్ఆన్ అద్దంలో చూడండి' అని అన్నారు. దానికి నేను, 'ఓ మాతృ మూర్తి! ప్రవక్త (స) విత్ర్ నమా'జు ఎలా చదివేవారో తెలుపండి' అని విన్నవించుకున్నాను. దానికి 'ఆయి'షహ్ (ర) 'మేము ప్రవక్త (స) కోసం వు'దూ నీటిని, మిస్వాక్‌ను సిద్ధం చేసి ప్రవక్త (స) పడక వద్ద ఉంచేవాళ్ళం. అల్లాహ్(త) లేపినపుడు ప్రవక్త (స) మేల్కొని, మిస్వాక్ చేసి, వు'దూ చేసి 9 రకా'తులు నమా'జు చదువుతారు. వాటిలో కేవలం 8 రకా'త్‌ల తర్వాత తషహ్హుద్‌లో కూర్చుంటారు. దైవాన్ని స్మరిస్తారు. స్తోత్రం చేస్తారు, ఇంకా దు'ఆ చేస్తారు. సలామ్ పలకకుండా లేచి నిలబడతారు. 9వ ర'కాత్ చదివి కూర్చుంటారు. అల్లాహ్‌ను స్మరిస్తారు. ఆయన్ను స్తోత్రం చేస్తారు, దు'ఆ చేస్తారు. ఆ తరువాత సలామ్ పలుకుతారు. దాన్ని మేము వినేవాళ్ళం.

307) వివరణ-1254: రాత్రి పూట నఫిల్ నమా'జులను రెండేసి రకా'త్‌లుగా చదవాలి. ఒకే సలామ్‌తో 4 రకా'త్ లు చదివినా చదవవచ్చును. ఈ 'హదీసు' ద్వారా విత్ర్ కనిష్ట రకా'త్ 1 అని తెలిసింది. ఆ ఒక్క రకా'త్ చదవడం వల్ల అంతకు ముందు చదివిన నమా'జులన్నీ బేసి సంఖ్యలో మారిపోతాయి.

308) వివరణ-1256: అంటే 8 రక'అత్‌లు తహజ్జుద్ నమా'జు, 5 రక'అత్‌లు విత్ర్ నమా'జు చదివేవారు. దీని ద్వారా విత్ర్ నమా'జు 5 రకా'తులు కూడా చదవవచ్చని తెలిసింది. 5 రకా'తుల్లో చివరి రక'అతుల్లో కూర్చోవాలి. మధ్య కూర్చో కూడదు.

అంటే బిగ్గరగానూ, మెల్లగానూ కాకుండా పలికేవారు. మేము ఆయన ప్రక్కనే ఉంటాము. అందువల్ల ప్రవక్త (స) సలామ్ ను వినగలిగేవాళ్ళం. సలామ్ పలికిన తరువాత రెండు రక'అతులు కూర్చొని చదివేవారు. ఓ నా కుమారా ఇవన్నీ 11 రకాతులు అయ్యాయి.

ఆ తరువాత ప్రవక్త (స) వయస్సు పెరిగి, వృద్ధాప్యానికి చేరుకుని, శరీరం బరువెక్కిన తరువాత విత్ర్ 7 రకా'తులు మాత్రమే చదివేవారు. అలవాటు ప్రకారం 2 రకా'త్‌లు సలామ్ తరువాత కూర్చొని చదివేవారు. ఓ అబ్బాయి, ఇవన్నీ 9 రకా'త్‌లు అయ్యాయి. ప్రవక్త (స) నఫిల్ నమా'జు చదివితే దాన్ని ఎల్లప్పుడూ పాటించటాన్ని ఉత్సాహం చూపే వారు. ఒకవేళ నిద్రవల్ల లేదా అనారోగ్యం వల్ల లేదా శారీరక నొప్పివల్ల తహజ్జుద్ చదవలేని పక్షంలో పగలు 12 రకాతులు చదువుకునేవారు. ఇంకా ఒక్క రాత్రిలోనే ప్రవక్త (స) మొత్తం ఖుర్ఆన్ చదివినట్టు, రాత్రంతా ఉదయం వరకు నమా'జు చదివినట్టు, రమ'దాన్ తప్ప ఇతర దినాల్లో అన్ని రోజులు ఉపవాసం ఉన్నట్టు నాకు తెలియదు అని సమాధానం ఇచ్చారు.[309] (ముస్లిమ్)

١٢٥٨ - [ ٥ ] ( صحيح ) (٣٩٥/١)

وَعَنِ ابْنِ عُمَرَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "اجْعَلُوْا آخِرَ صَلَاتِكُمْ بِاللَّيْلِ وِتْرًا". رَوَاهُ مُسْلِمٌ .

1258. (5) [1/395-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి నమా'జుల్లో విత్ర్‌ను చివరి నమా'జుగా చేసుకోండి. అంటే విత్ర్‌ను అన్నిటికంటే చివరిలో ఆచరించాలి."[310](ముస్లిమ్)

١٢٥٩ - [ ٦ ] ( صحيح ) (٣٩٥/١)

وَعَنِ ابْنِ عُمَرَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "بَادِرُوْا الصُّبْحَ بِالْوِتْرِ". رَوَاهُ مُسْلِمٌ.

1259. (6) [1/395-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవ చనం, "ఉదయం అవకముందే విత్ర్ చదువుకోండి."[311] (ముస్లిమ్)

١٢٦٠ - [ ٧ ] ( صحيح ) (٣٩٥/١)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ خَافَ أَنْ لَا يَقُوْمَ مِنْ آخِرِ اللَّيْلِ فَلْيُوْتِرْ أَوَّلَهُ وَمَنْ طَمَعَ أَنْ يَقُوْمَ آخِرَهُ فَلْيُوْتِرْ آخِرَ اللَّيْلِ فَإِنَّ صَلَاةَ آخِرَ اللَّيْلِ مَشْهُوْدَةٌ وَذَلِكَ أَفْضَلُ". رَوَاهُ مَسْلِمٌ .

1260. (7) [1/395-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా రాత్రి చివరి భాగంలో లేవలేమని భయంగా ఉంటే, 'ఇషా' తరువాత రాత్రి ప్రారంభంలోనే విత్ర్ చదువుకోవాలి. రాత్రి చివరి భాగంలో లేవగలిగే వారు. విత్ర్‌ను రాత్రి చివరి భాగంలో చదువుకోవాలి. ఎందుకంటే రాత్రి చివరి భాగంలో శుభ, కారుణ్యాల దైవదూతలు అవతరిస్తారు. అంటే విత్ర్‌ను రాత్రి చివరి భాగంలో చదవటమే ఉత్తమం." (ముస్లిమ్)

١٢٦١ - [ ٨ ] ( متفق عليه ) (٣٩٥/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: مِنْ كُلِّ اللَّيْلِ أَوْتَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مِنْ أَوَّلَ اللَّيْلِ وَأَوْسَطِهِ وَآخِرِهِ وَانْتَهَى وِتْرُهُ إِلَى السَّحَرِ.

---

309) వివరణ-1257: ఖియామల్ లైల్‌ను విత్ర్ అని కూడా అంటారు. ఈ 'హదీసు'లో ముందు 9 రకా'త్‌ల గురించి ప్రస్తావించబడింది. ఇందులో నిరంతరం 8 రకా'తులుఉన్నాయి. మధ్యలో ఎక్కడా ఖ'అదహ్ లేదు. ప్రవక్త (స) 8 రకా'తుల తర్వాత కూర్చున్నారు. అత్త'హియ్యాతు చదివి నిలబడ్డారు. 9 రకా'తులు అయ్యాయి. ఎవరైనా ఇలాగ చదవాలనుకుంటే, చదవ గలరు. ఆ తరువాత ప్రవక్త (స) 2 రకాత్‌లు నఫిల్ నమా'జు కూర్చొనిచదివారు. అంటే విత్ర్ తరువాత కూడా నమా'జు చదవవచ్చును. కొన్ని ఉల్లేఖనాల్లో విత్ర్ ను చివరి నమా'జుగా చేయమని ఆదేశించడం జరిగింది. అంటే విత్ర్‌ను చివరిలో చదవాలి. అదేవిధంగా ఒకవేళ రాత్రి తహజ్జుద్ నమా'జు చదవలేకపోతే, పగలు చదువు కోవాలి. అదేవిధంగా ఒక్కరాత్రిలో ఖుర్ఆన్ పూర్తి చేయడం ప్రవక్త (స) సాంప్రదాయానికి వ్యతిరేకం. అదే విధంగా రాత్రంతా మేల్కొని ఆరాధన చేయటం కూడా ప్రవక్త (స) సాంప్రదాయానికి వ్యతిరేకం. అదేవిధంగా రమ'దాన్ నెల తప్ప ఇతర నెలల్లో నెలంతా నఫిల్ ఉపవాసాలు పాటించటం ప్రవక్త సాంప్ర దాయానికి వ్యతిరేకం.

310) వివరణ-1258: అంటే అభిలషణీయంగా ఆదేశించడం జరిగింది. తప్పని సరి అని కాదు.

311) వివరణ-1259: విత్ర్ అసలు సమయం 'ఇషా' తరువాత నుండి ఉషోదయం కాలం వరకు ఉంటుంది. కనుక ఉషోదయ కాలం ప్రారంభం అయితే విత్ర్ సమయం అయిపోతుంది. తప్పి పోయిన దాన్ని తరువాత చదువుకోవచ్చును.

1261. (8) [1/395-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్రును రాత్రి ప్రతి భాగంలో చదివారు. ప్రారంభంలో, మధ్యలో, చివరిలో. ప్రవక్త (స) ఉషోదయ కాలం ప్రారంభం వరకు ఎప్పుడైనా చదివే వారు. (బు'ఖారీ, ముస్లిమ్)

١٢٦٢ - [ ٩ ] ( متفق عليه ) (٣٩٥/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَوْصَانِيْ خَلِيْلِيْ بِثَلَاثٍ: صِيَامِ ثَلَاثَةِ أَيَّامٍ مِّنْ كُلِّ شَهْرٍ وَرَكْعَتَيِ الضُّحَى وَأَنْ أُوْتِرَ قَبْلَ أَنْ أَنَامَ .

1262. (9) [1/395-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: నాకు నా ప్రియ ప్రవక్త (స) ఈ మూడు విషయాల గురించి హితబోధ చేశారు. 1. ప్రతి నెలలో 3 ఉపవాసాలు పాటించు. 2. మిట్టమధ్యాహ్నానికి ముందు రెండు రకాతులు (చాష్త్) చదువుతూ ఉండు. 3. నిద్ర పోవడానికి ముందు విత్ర్ నమా'జును చదువుకుంటూ ఉండు.[312] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٢٦٣ - [ ١٠ ] ( صحيح ) (٣٩٦/١)

عَنْ غُضَيْفِ بْنِ الْحَارِثِ قَالَ: قُلْتُ لِعَائِشَةَ: أَرَأَيْتِ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَغْتَسِلُ مِنَ الْجَنَابَةِ فِيْ أَوَّلِ اللَّيْلِ أَمْ فِيْ آخِرِهِ؟ قَالَتْ: رُبَّمَا اغْتَسَلَ فِيْ أَوَّلِ اللَّيْلِ وَرُبَّمَا اغْتَسَلَ فِيْ آخِرِهِ قُلْتُ: اللهُ أَكْبَرُ اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ جَعَلَ فِيْ الْأَمْرِ سَعَةً قُلْتث: كَانَ يُوْتِرُ أَوَّلَ اللَّيْلَ أَمْ فِيْ آخِرِهِ؟ قَالَتْ: رُبَّمَا أَوْتَرَ فِيْ أَوَّلِ اللَّيْلِ وَرُبَّمَا أَوْتَرَ فِيْ آخِرِهِ. قُلْتُ: اللهُ أَكْبَرُ اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ جَعَلَ فِيْ الْأَمْرِ سَعَةً قُلْتُ: كَانَ يَجْهَرُ بِالْقِرَاءَةِ أَمْ يَخْفِتُ؟ قَالَتْ: رُبَّمَا جَهَرَ بِهِ وَرُبَّمَا خَفَتْ قُلْتُ: اللهُ أَكْبَرُ الْحَمْدُ لله الَّذِيْ جَعَلَ فِيْ الْأَمْرِ سَعَةً. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى ابْنُ مَاجَهُ اَلْفَصْلُ الْأَخِيْرَ.

1263. (10) [1/396-దృఢం]

గు'దైఫ్ బిన్ 'హారిస్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) ను ప్రవక్త (స) జనాబత్ 'గుసుల్ అంటే లైంగిక స్నానం, రాత్రి ప్రారంభం లో చేసేవారా లేక రాత్రి చివరి భాగంలో చేసేవారా అని అడిగాను. దానికి ఆమె ప్రవక్త (స) జనాబత్ స్నానం ఒక్కోసారి రాత్రి ప్రారంభంలో చేసేవారు, ఒక్కోసారి రాత్రి చివరి భాగంలో చేసేవారు అని సమాధానం ఇచ్చారు. దానికి నేను "అల్లాహ్ చాలా గొప్పవాడు, స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే. ఆయన ఇందులో విశాలత పొందుపరిచాడు. ఆ తరువాత నేను ప్రవక్త (స) 'విత్ర్ నమా'జును రాత్రి చివరి భాగంలో చదివేవారా లేక రాత్రి ప్రారంభంలో చదివేవారా' అని అడిగాను. దానికి ఆమె 'ఒక్కోసారి ప్రారంభంలో, ఒక్కోసారి చివరిలో చదివేవారు' అని అన్నారు. నేను సంతోషం పట్టలేక 'అల్లాహు అక్బర్ స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే, ఆయన ధార్మిక విషయాల్లో విశాలత ఉంచాడు', అని అన్నాను. ఆ తరువాత నేను 'ప్రవక్త (స) తన తహజ్జుద్ నమా'జులో ఖుర్ఆన్ పఠనం బిగ్గరగా చేసేవారా లేక మెల్లగా చేసేవారా' అని అడిగాను. దానికి ఆమె 'ఒక్కోసారి బిగ్గరగా, ఒక్కోసారి మెల్లగా చేసేవారు' అని అన్నారు. అప్పుడు నేను మళ్ళీ 'అల్లాహ్‌యే గొప్పవాడు, స్తోత్రాలన్నీ ఆయనకే, ఆయనే కర్మల్లో విశాలత పొందుపరిచాడు' అని అన్నాను. (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

١٢٦٤ - [ ١١ ] ( صحيح ) (٣٩٦/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ قَيْسٍ قَالَ: سَأَلْتُ عَائِشَةَ: بِكَمْ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُوْتِرُ؟ قَالَتْ: كَانَ يُوْتِرُ بِأَرْبَعٍ وَثَلَاثَ وَّسِتٍّ وَثَلَاثٍ وَّثَمَانٍ وَثَلَاثٍ وَّعَشْرٍوَّثَلَاثٍ وَلَمْ يَكُنْ يُوْتِرُ بِأَنْقَصَ مِنْ سَبْعٍ وَلَا بِأَكْثَرَ مِنْ ثَلَاثَ عَشَرَةً. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

1264. (11) [1/396-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ ఖైస్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర)ను "ప్రవక్త (స) విత్ర్ నమా'జు ఎన్ని రకా'తులు చదివే వారు' అని అడిగాను. దానికి ఆమె '4+3 అంటే 7; 6+3 అంటే 9; 8+3 అంటే 11; 10+3 అంటే 13 రకా'తులు అని; ఇంకా ప్రవక్త (స) 7 కంటే తక్కువ 13 రకా'తుల కంటే ఎక్కువ ఎన్నడూ చదవనే లేదు" అని అన్నారు.[313] (అబూ దావూద్)

---

312) వివరణ-1262: అబూ హురైరహ్ (ర) ప్రవక్త (స) అనుచరుల్లో ప్రముఖ అనుచరులు. రాత్రీ పగలు ఖుర్ ఆన్, 'హదీసు'లను అభ్యసించి కంఠస్తం చేసుకునేవారు. ప్రవక్త (స) ఈ మూడు విషయాల గురించి ప్రత్యేకంగా బోధించారు. '1. ప్రతి నెల వెన్నెల రాత్రుల 3 ఉపవాసాలు పాటిస్తూ ఉండు. 2. 2 రకాతుల చాష్త్ నమా'జు ఆచరిస్తూ ఉండు. 3. రాత్రి ప్రారంభంలో విత్ర్ చదువుకో. ఎందుకంటే రాత్రిపూట 'హదీసు'లు అభ్యసించటంలో నిమగ్నమయి ఉండటం వల్ల, రాత్రి చివరి భాగంలో లేవటం కష్టం. అందువల్ల ప్రారంభం లోనే చదువుకో' అని ఉపదేశించారు.

313) వివరణ-1264: ఇక్కడ వితర్ అంటే ఖియాముల్ లైల్ మరియు తహజ్జుద్ నమా'జు. 4 రకాతులు తహజ్జుద్ మరియు 3 రకా'తులు విత్ర్ ఇవి 7

١٢٦٥ - [ ١٢ ] ( صحيح ) (٣٩٦/١)

وَعَنْ أَبِيْ أَيُّوْبَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْوِتْرُ حَقٌّ عَلَى كُلِّ مُسْلِمٍ فَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِخَمْسٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِثَلَاثٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِوَاحِدَةٍ فَلْيَفْعَلْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَةُ.

1265. (12) [1/396-దృఢం]

అబూ అయ్యూబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతి ముస్లిమ్‌పై విత్ర్ సాంప్రదాయకరంగా (సున్నత్) విధించబడింది. కోరిన వారు 5 రకాతులు చదువుకో వచ్చు, కోరినవారు 3 రకా'తులు చదువుకోవచ్చు. ఒక రకా'తు చదవ గోరేవారు ఒక రకా'తు చదువుకోవాలి. (అబూ దావూద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్)

١٢٦٦ - [ ١٣ ] ( حسن ) (٣٩٧/١)

وَعَنْ عَلِيٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ وِتْرٌ يُّحِبُّ الْوِتْرَ فَأَوْتِرُوْا يَا أَهْلَ الْقُرْآنِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1266. (13) [1/397-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ బేసి అంటే ఒకే ఒక్కడు, ఒంటరి తనాన్ని ప్రేమిస్తాడు. ఓ ఖుర్ఆన్ ప్రజలారా! విత్ర్‌ను పాటించండి." [314] (తిర్మిజి', అబూ దావూద్, నసాయి')

١٢٦٧ - [ ١٤ ] ( ضعيف ) (٣٩٧/١)

وَعَنْ خَارِجَةَ بْنِ حُذَافَةَ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَقَالَ: "إِنَّ اللهَ أَمَدَّكُمْ بِصَلَاةٍ هِيَ خَيْرٌ لَّكُمْ مِّنْ حُمُرِ النَّعَمِ: اَلْوِتْرُ جَعَلَهُ اللهُ لَكُمْ فِيْمَا بَيْنَ صَلَاةِ الْعِشَاءِ إِلَى أَنْ يَّطْلُعَ الْفَجْرُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1267. (14) [1/397-బలహీనం]

'ఖారిజ బిన్ 'హుజా'ఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) మా వద్దకు వచ్చారు. ఇంకా అల్లాహ్(త) ఒక నమా'జు ద్వారా మీకు సహాయం చేసాడు. అది ఖరీదైన ఒంటెలకంటే విలువైనది. అది విత్ర్ నమా'జు. దానికి అల్లాహ్ 'ఇషా' నమా'జు తరువాత నుండి ఉషోదయం వరకు సమయం నిర్ణయించాడు అని అన్నారు.[315] (తిర్మిజి', అబూ దావూద్)

١٢٦٨ - [ ١٥ ] ( حسن ) (٣٩٧/١)

وَعَنْ زَيْدِ بْنِ أَسْلَمَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ نَامَ عَنْ وِتْرِهِ فَلْيُصَلِّ إِذَا أَصْبَحَ". رَوَاهُ التِّرْمِذِيُّ مُرْسَلًا.

1268. (15) [1/397-ప్రామాణికం]

'జైద్ బిన్ అస్లమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా విత్ర్ చదవకుండా నిద్రపోతే ఉదయం లేచిన తర్వాత చదువుకోవాలి." [316] (తిర్మిజి' / తాబయీ ప్రోక్తం)

١٢٦٩ - [ ١٦ ] ( صحيح ) (٣٩٧/١)

وَعَنْ عَبْدِ الْعَزِيْزِ بْنِ جُرَيْجٍ قَالَ: سَأَلْنَا عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا بِأَيِّ شَيْءٍ كَانَ يُوْتِرُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم؟ قَالَتْ: كَانَ يَقْرَأُ فِيْ الْأُوْلَى ب (سَبِّحِ اسْمِ رَبِّكَ الْأَعْلَى-٨٧) وَفِيْ الثَّانِيَةِ ب (قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ-١٠٩) وَفِيْ الثَّالِثَةِ ب (قُلْ هُوَ اللهُ أَحَدٌ-١١٢؛ وَالْمُعَوَّذَتَيْنِ-١١٣، ١١٤). وَرَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1269. (16) [1/397-దృఢం]

'అబ్దుల్ 'అ'జీ'జ్ బిన్ జురైజ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) ను 'ప్రవక్త (స) విత్ర్ నమా'జులో ఏ ఏ సూరాలు చదివేవారు' అని అడిగాను. దానికి ఆమె సమా ధానం ఇస్తూ 'మొదటి రకాతులో సూరహ్ ఫాతి'హ్ తరువాత "సూరహ్ అల్ అ'అలా (87)" రెండవ రకాతులో సూరహ్ ఫాతి'హ్ తరువాత "సూరహ్ అల్ కాఫిరూన్ (109) మరియు మూడవ

---

అయ్యాయి. 6 + 3 = 9, 8+3= 11, 10+3 = 13. సాధారణంగా ప్రవక్త (స) ఇలా చదివే వారు. ఇందులో హెచ్చుతగ్గులు కూడా ఉన్నాయి.

314) వివరణ-1266: విత్ర్ అంటే బేసి సంఖ్య. అల్లాహ్ ఒకే ఒక్కడు, ఆయనకు ఎవరూభాగస్వాములులేరు. కనుక ముస్లిములు విత్ర్ చదువుతూ ఉండాలి. ఇది అల్లాహ్ (త)కు చాలా ప్రియమైనవి. కొందరు పండితులు విత్ర్ ఒక్కరకాతుచదవటం ఉత్తమం అని అభిప్రాయ పడ్డారు.

315) వివరణ-1267: విత్ర్ నమా'జు సున్నత్. దీనికి 'ఇషా' తరువాత నుండి ఫజ్ర్ వరకు సమయం నిర్ణయించబడింది. ఒకవేళ ఎవరైనా 'ఇషా'కు ముందు చదివితే విత్ర్ నమా'జు అవదు. ప్రవక్త (స) 'అల్లాహ్ మీకు ఒక నమా'జు ద్వారా సహాయం చేసాడు' అని అన్నారు. అంటే 'ఒక నఫిల్ నమా'జు అధికం చేశాడు. అది ఇతర నఫిల్ నమాజులకంటే ఉన్నత మైనది. ఈ విత్ర్ నమా'జు విధికాని, తప్పనిసరికాని కాదు.'

316) వివరణ-1268: సున్నతులను సమయం అయిపోయిన తర్వాత పూర్తి చేయవచ్చును.

క్షేమాన్ని ప్రసాదించిన వారిలా నాకూ క్షేమాన్ని ప్రసాదించు. నీవు మిత్రులుగా చేసుకున్న వారిలా నన్ను మిత్రునిగా చేసుకో. ఇంకా నాకు ప్రసాదించిన వాటిలో శుభాన్ని ప్రసాదించు. నీవు నా విధి వ్రాతలో వ్రాసిన కీడు నుండి నన్ను కాపాడు, ఎందుకంటే నీవే అధికారం చలాయించేవాడవు. నీపై అధికారం చెలాయించడం జరుగదు. నీ మిత్రుడు అవమానానికి గురికాడు. ఓ మా ప్రభూ! నీవే శుభకరుడవు, గొప్పవాడవు. నిన్ను క్షమాపణ కోరుతున్నాము, పశ్చాత్తాపంచెంది నీవైపే మరలు తున్నాము.' (తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్ను మాజహ్, దార్మీ)

١٢٧٤ - [ ٢١ ] ( صحيح ) (٣٩٨/١)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَلَّمَ فِيْ الْوِتْرِ قَالَ: "سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوْسِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَزَادَ: ثَلَاثَ مَرَّاتٍ يُطِيْلُ فِيْ آخِرِهِنَّ.

1274. (21) [1/398-దృఢం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్‌లో సలామ్ పలికిన తర్వాత మూడుసార్లు, "సుబ్‌హానల్ మలికిల్ ఖుద్దూస్" అని పలికేవారు. (అబూ దావూ'ద్) మూడవ సారి బిగ్గరగా పలికేవారు (నసాయి).

١٢٧٥ - [ ٢٢ ] ( صحيح ) (٣٩٨/١)

وَفِيْ رِوَايَةٍ لِلنَّسَائِيِّ عَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ أَبْزَى عَنْ أَبِيْهِ قَالَ: كَانَ يَقُوْلُ إِذَا سَلَّمَ: "سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوْسِ" ثَلَاثًا وَيَرْفَعُ صَوْتَهُ بِالثَّالِثَةِ.

1275. (22) [1/398-దృఢం]

అబ్దుర్ ర'హ్మాన్ బిన్ అబ్జి: 'దీన్నే ఉల్లేఖించి, మూడవ సారి బిగ్గరగా పలికేవారు,' అని అన్నారు. (నసాయి')

١٢٧٦ - [ ٢٣ ] ( صحيح ) (٣٩٨/١)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ فِيْ آخِرِوِتْرِهِ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوْبَتِكَ وَأَعُوْذُ بِكَ مِنْكَ لَا أُحْصِي ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ".رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ .

1276. (23) [1/398-దృఢం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ చివరిలో ఈ దు'ఆను చదివేవారు. "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక బి ర'దాక మిన్ స'ఖ'తిక, వ బి

రకాతులో సూరహ్ ఫాతి'హా తరువాత సూరగ్ అల్ ఇ'ఖ్‌లాస్ (112) మరియు ము'అవ్వ'జ'తైన్ సూరగ్ అల్ ఫలఖ్ (113), సూరహ్ అన్నాస్ (114) చదివే వారు అని అన్నారు." (తిర్మిజి', అబూ దావూద్)

١٢٧٠ - [ ١٧ ] ( صحيح ) (٣٩٧/١)

وَرَوَاهُ النَّسَائِيُّ عَنْ عَبْدِ الرَّحْمنِ بْنِ أَبْزَى .

1270. (17) [1/397-దృఢం]

నసాయి', దీన్ని అబ్దుర్ ర'హ్మాన్ బిన్ అబ్జి ద్వారా ఉల్లేఖించారు.

١٢٧١ - [ ١٨ ] ( صحيح ) (٣٩٧/١)

وَرَوَاهُ أَحْمَدُ عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ .

1271. (18) [1/397-దృఢం]

అ'హ్మద్ దీన్ని ఉబయ్ బిన్ క'అబ్ ద్వారా ఉల్లేఖించారు.

١٢٧٢ - [ ١٩ ] ( صحيح ) (٣٩٨/١)

وَالدَّارَمِيُّ عَنِ ابْنِ عَبَّاسٍ وَلَمْ يَذْكُرُوْا وَالْمُعَوَّذَتَيْنِ .

1272. (19) [1/398-దృఢం]

దార్మీ, ఇబ్నె అబ్బాస్ ద్వారా, కొన్ని ఉల్లేఖనాల్లో ము'అవ్వ'జ'తైన్ అనే పదం లేదు.

١٢٧٣ - [ ٢٠ ] ( صحيح ) (٣٩٨/١)

وَعَنِ الْحَسَنِ بْنِ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: عَلَّمَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم كَلِمَاتٍ أَقُوْلُهُنَّ فِيْ قُنُوْتِ الْوِتْرِ: "اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ، وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ، وَتَوَلَّنِيْ فِيْمَنْ تَوَلَّيْتَ، وَبَارِكْ لِيْ فِيْمَا أَعْطَيْتَ، وَقِنِيْ شَرَّ مَا قَضَيْتَ، فَإِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضَى عَلَيْكَ، إِنَّهُ لَا يَذِلُّ مَنْ وَالَيْتَ، تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارَمِيُّ .

1273. (20) [1/398-దృఢం]

'హసన్ బిన్ 'అలీ (ర) కథనం: ప్రవక్త (స) నాకు విత్ర్ లో చదవమని ఈ దు'ఆయె ఖునూత్ నేర్పారు: "అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత. వ 'ఆఫినీ ఫీమన్ 'ఆఫైత. వ తవల్లనీ ఫీమన్ తవల్లైత. వ బారిక్‌లీ ఫీమా అ'అతైత. వఖినీ షర్ర మాఖ'దైతె, ఫ ఇన్నక తఖ్'దీ వలా యుఖ్'దా 'అలైక. ఇన్నహూ లా యజి'ల్లు మన్ వల్లైత. తబారక్త రబ్బనా వత'ఆలైత. వనస్తగ్‌ఫిరుక వనతూబు ఇలైక." - 'ఓ అల్లాహ్! నీవు సన్మార్గం చూపించిన వారిలా నాకూ సన్మార్గం చూపించు. నీవు

ము'ఆఫాతిక మిన్ 'ఉఖూ బతిక, వ అ'ఊజు 'బిక మిన్ క. లా ఉ'హ్'సీ స'నాఅన్ అలైక. అన్త కమా అస్'నైత అలా నఫ్సిక." - 'ఓ అల్లాహ్! నీ సాన్నిహిత్యం ద్వారా నీ ఆగ్రహం నుండి నీ శరణు కోరుతున్నాను. ఇంకా నీ క్షమాపణ ద్వారా నీ శిక్ష నుండి శరణు కోరుతున్నాను. ఇంకా నేను నిన్ను నీ ఆగ్రహం నుండి శరణుకోరు తున్నాను. నీ మంచి తనాలను నేను ఆపలేను. నీవు నిన్ను-నీవు పేర్కొన్నట్లే ఉన్నావు.'(అబూ దావూద్, నసాయి', తిర్మిజి', ఇబ్నె మాజహ్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٢٧٧ - [ ٢٤ ] ( صحيح ) (٣٩٩/١)

عَنِ ابْنِ عَبَّاسٍ قِيْلَ لَهُ: هَلْ لَكَ فِيْ أَمِيْرِ الْمُؤْمِنِيْنَ مُعَاوِيَةَ فَإِنَّهُ مَا أَوْتَرَ إِلَّا بِوَاحِدَةٍ؟ قَالَ: أَصَابَ إِنَّهُ فَقِيْهٌ.

وَفِيْ رِوَايَةٍ: قَالَ ابْنُ أَبِيْ مُلَيْكَةَ: أَوْتَرَ مُعَاوِيَةُ بَعْدَ الْعِشَاءِ بِرَكْعَةٍ وَعِنْدَهُ مَوْلَى لِابْنِ عَبَّاسٍ فَأَتَى ابْنَ عَبَّاسٍ فَأَخْبَرَهُ. فَقَالَ: دَعْهُ فَإِنَّهُ قَدْ صَحِبَ النَّبِيَّ صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ

1277. (24) [1/399-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్‌ను, ము'ఆవియహ్ ఒక్క రకాతు మాత్రమే చదవటం గురించి మీ అభిప్రాయం ఏమిటి,' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ఇబ్నె 'అబ్బాస్, "ము'ఆవి యహ్ ఒక రకా'తు చదవటం సరైనదే. ఎందుకంటే, అతడు మేధావి, ధార్మిక పండితుడు," అని అన్నారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఇబ్ను అబీ ములైకహ్ కథనం: ము'ఆవియహ్ 'ఇషా' తర్వాత విత్ర్ ఒక్క రకాతు మాత్రమే చదివారు. అక్కడ ఇబ్నె 'అబ్బాస్ విడుదల చేసిన సేవకుడు కూర్చొని ఉన్నాడు. ఈ విషయం చూసి, ఇబ్నె 'అబ్బాస్ (ర) వద్దకు వచ్చి తెలియపరిచాడు. దానికి ఇబ్నె 'అబ్బాస్ అతన్ని వదిలేయి, అతన్ని విమర్శించకు. అతను ప్రవక్త (స) వెంట ఉండేవారు. ప్రవక్త (స)ను విత్ర్ ఒక రకాతు చదువుతుండగా చూసి ఉన్నారు" అని అన్నారు.[317] (బు'ఖారీ)

١٢٧٨ - [ ٢٥ ] ( ضعيف ) (٣٩٩/١)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَلْوِتْرُ حَقٌّ فَمَنْ لَمْ يُوْتِرْ فَلَيْسَ مِنَّا. اَلْوِتْرُ حَقٌّ فَمَنْ لَمْ يُوْتِرْ فَلَيْسَ مِنَّا. اَلْوِتْرُ حَقٌّ فَمَنْ لَّمْ يُوْتِرْ فَلَيْسَ مِنَّا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1278. (25) [1/399-బలహీనం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "విత్ర్ వాస్తవం(విధి), విత్ర్ చదవని వారు మావారు కారు. విత్ర్ వాస్తవం, విత్ర్ చదవని వారు మావారు కారు. విత్ర్ వాస్తవం, విత్ర్ చదవని వారు మావారు కారు" అని మూడుసార్లు పలికారు. (అబూ దావూద్)

١٢٧٩ - [ ٢٦ ] ( صحيح ) (٣٩٩/١)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ نَامَ عَنِ الْوِتْرِ أَوْ نَسِيَهُ فَلْيُصَلِّ إِذَا ذَكَرَ أَوْ إِذَا اسْتَيْقَظَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

1279. (26) [1/399-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "విత్ర్ చదవకుండా నిద్రపోయినా లేదా మరచి పోయినా, గుర్తుకు రాగానే చదువుకోవాలి." (తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

١٢٨٠ - [ ٢٧ ] ( ضعيف ) (٣٩٩/١)

وَعَنْ مَالِكٍ بَلَغَهُ أَنَّ رَجُلًا سَأَلَ ابْنُ عُمَرَ عَنِ الْوِتْرِ: أَوَاجِبٌ هُوَ؟ فَقَالَ عَبْدُ اللهِ: قَدْ أَوْتَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَأَوْتَرَ الْمُسْلِمُوْنَ. فَجَعَلَ الرَّجُلُ يُرَدِّدُ عَلَيْهِ. وَعَبْدُ اللهِ يَقُوْلُ: أَوْتَرَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَأَوْتَرَ الْمُسْلِمُوْنَ. رَوَاهُ فِيْ الْمُوَطَّأ.

1280. (27) [1/399-బలహీనం]

మాలిక్‌కు ఈ వార్త అందింది: ఇబ్నె 'ఉమర్‌ను ఒక వ్యక్తి విత్ర్ గురించి 'విత్ర్‌ను తప్పనిసరి విధిగా చద వాలా?' అని అడిగాడు. దానికి 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర), ప్రవక్త (స) విత్ర్ నమా'జు చదివారు, ముస్లిములు కూడా విత్ర్ నమా'జు చదివారు' అని అన్నారు. ఆ వ్యక్తి అనేకసార్లు 'విత్ర్ తప్పనిసరి విధా, కాదా?' అని అడగ సాగాడు. దానికి ఇబ్నె 'ఉమర్ (ర) 'ప్రవక్త (స) విత్ర్ చదివారు, ముస్లిములు విత్ర్ చదివారు' అనే సమా ధానం ఇస్తూపోయారు.[318] (మువత్తా ఇమామ్ మాలిక్)

317) వివరణ-1277: ఈ 'హదీసు' ద్వారా విత్ర్ ఒక రకాతు చదవడం కూడా సున్నత్ అని తెలిసింది. అంతకుముందు 2 రకాతులు సున్నత్ చదివినా, చదవకపోయినా సరే.

318) వివరణ-1280: ఈ 'హదీసు'ల ద్వారా విత్ర్ యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యత నిరూపించబడింది. తప్పి

١٢٨٣ - [ ٣٠ ] ( صحيح ) (٤٠٠/١)

وَعَنْ عَائِشَةَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ جَالِسًا فَيَقْرَأُ وَهُوَ جَالِسٌ. فَإِذَا بَقِيَ مِنْ قِرَاءَتِهِ قَدْرَ مَا يَكُوْنُ ثَلَاثِيْنَ أَوْ أَرْبَعِيْنَ آيَةً قَامَ وَقَرَأَ وَهُوَ قَائِمٌ ثُمَّ رَكَعَ ثُمَّ سَجَدَ ثُمَّ يَفْعَلُ فِيْ الرَّكْعَةِ الثَّانِيةِ مِثْلَ ذٰلِكَ. رَوَاهُ مُسْلِمٌ .

1283. (30) [1/400-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నఫిల్ నమా'జులు కూర్చొని చదివేవారు. అందులో ఖుర్ఆన్‌ను చాలా సేపు వరకు పఠించేవారు. 30 లేదా 40 ఆయతులు మిగిలి ఉండగా నిలబడి, మిగిలిన ఆయతులను పఠించేవారు. ఆ తరువాత రుకూ', సజ్దా చేసేవారు. రెండవ రకాతులో కూడా ఇలాగే చేసేవారు. (ముస్లిమ్)

١٢٨٤ - [ ٣١ ] ( صحيح ) (٤٠٠/١)

وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم: "كَانَ يُصَلِّيْ بَعْدَ الْوِتْرِ رَكْعَتَيْنِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَزَادَ ابْنُ مَاجِهْ: خَفِيْفَتَيْنِ وَهُوَ جَالِسٌ.

1284. (31) [1/400-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ తర్వాత కూర్చొని తేలికైన రెండు రకాతులు (నఫిల్) చదివే వారు. (తిర్మి'జి', ఇబ్నె మాజహ్)

١٢٨٥ - [ ٣٢ ] ( صحيح ) (٤٠١/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُوْتِرُ بِوَاحِدَةٍ. ثُمَّ يَرْكَعُ رَكْعَتَيْنِ يَقْرَأُ فِيْهِمَا وَهُوَ جَالِسٌ فَإِذَا أَرَادَ أَنْ يَرْكَعَ قَامَ فَرَكَعَ. رَوَاهُ ابْنُ مَاجَهُ .

1285. (32) [1/401-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ ఒక రకాతు చదివేవారు. ఆ తరువాత 2 రకాతులు కూర్చొని చదివే వారు. వాటిలో కూర్చొనే ఖిరాఅత్ చేసేవారు. రుకూ' చేయ వలసి వచ్చినపుడు నిలబడి రుకూ' చేసే వారు.[321] (ఇబ్నె మాజహ్)

١٢٨١ - [ ٢٨ ] ( ضعيف جدا ) (٤٠٠/١)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُوْتِرُ بِثَلَاثٍ يَقْرَأُ فِيْهِنَّ بِتِسْعِ سُوَرٍ مِّنَ الْمُفَصَّلِ يَقْرَأُ فِيْ كُلِّ رَكْعَةٍ بِثَلَاثِ سُوَرٍ آخِرُهُنَّ: (قُلْ هُوَ اللهُ أَحَدٌ -١١٤) رَوَاهُ التِّرْمِذِيُّ .

1281. (28) [1/400-అతి బలహీనం]

'అలీ (ర) కథనం: ప్రవక్త(స) విత్ర్ మూడు రకా'తులు చదివేవారు. వాటిలో 9 ముఫ'స్సల్ సూరాలు పఠించే వారు. చివరగా సూ. ఇ'ఖ్లాస్ చదివేవారు.[319] (తిర్మిజి')

١٢٨٢ - [ ٢٩ ] ( صحيح ) (٤٠٠/١)

وَعَنْ نَافِعٍ قَالَ: كُنْتُ مَعَ ابْنِ عُمَرَ بِمَكَّةَ وَالسَّمَاءُ مُغَيِّمَةٌ فَخَشِيَ الصُّبْحَ فَأَوْتَرَ بِوَاحِدَةٍ ثُمَّ انْكَشَفَ فَرَأَى أَنَّ عَلَيْهِ لَيْلًا فَشَفَعَ بِوَاحِدَةٍ ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ فَلَمَّا خَشِيَ الصُّبْحَ أَوْتَرَ بِوَاحِدَةٍ. رَوَاهُ مَالِكٌ .

1282. (29) [1/400-దృఢం]

నా'ఫె (ర) కథనం: నేను మక్కహ్ లో ఇబ్నె 'ఉమర్ వెంట ఉన్నాను. అప్పుడు ఆకాశం మేఘాలమయంగా ఉంది. ఇబ్నె 'ఉమర్ ఉదయం అవుతుందని భయపడి, ఒక రకా'తు విత్ర్ చదువుకున్నారు. ఆ తరువాత మేఘాలు తొలగిపోయాయి. అప్పుడు ఇంకా రాత్రి మిగిలి ఉందని గ్రహించి మరో రకా'తు చదివి రెండు రకాతులను జతచేసుకున్నారు. ఆ తరువాత రెండేసి రకా'తులు చదవ సాగారు. రాత్రి చివరి భాగంలో ఉషోదయ కాలం కావస్తుందని తెలిసి ఒక రకా'తు విత్ర్ చదువుకున్నారు.[320] (మాలిక్)

---

319) వివరణ-1281: ముస్నద్ అ'హ్మద్‌లో ఈ సూరాల గురించి వివరించటడింది. మొదటి రకాతులో సూరహ్ ఫాతి'హ్ తరువాత సూరతుల్ ఖద్ర్ (97), సూరహ్ జిల్ జాల్ (99), సూరహ్ అత్తకాసుర్ (102); రెండవ రకా'తులో 'అస్ర్' (103), సూరహ్ కౌసర్ (108), సూరహ్ నస్ర్ (110) మరియు మూడవ రకాతులో సూరహ్ కాఫిరూన్ (109), సూరహ్ లహబ్ (111), సూరహ్ ఇ'ఖ్లాస్ (112) అని ఉంది. (అల్ మిర్'ఆత్)

320) వివరణ-1282: రాత్రి మేఘాల వల్ల సమయం సరిగ్గా తెలియలేదు. అందువల్ల ఎక్కడ తెల్లవారయి పోయినా దాన్ని పూర్తిచేసుకోవాలి. కాని విత్ర్ విధిగాని, తప్పనిసరిగాని కాదు. ఇబ్నె 'ఉమర్ విత్ర్‌ను తప్పనిసరి విధి అని చెప్పలేదు.

పోతుందని, 1 రకాతు విత్ర్ చదువుకున్నారు. కాని మేఘాలు తొలగిపోయిన తర్వాత ఇంకా రాత్రి ఉందని తెలిసి, మరో రకాతు చదివి, ఆ రెండు రకాతులను జతచేసుకున్నారు. అంటే విత్ర్‌ను రద్దు చేసుకున్నారు. ఇది అతని అభిప్రాయం. విత్ర్‌ను రద్దుచేసుకునే అవకాశం లేదు. సమయం ఉంటే తరువాత కూడా నఫిల్ నమా'జులు చదవవచ్చును.

321) వివరణ-1285: అప్పుడప్పుడూ ఇలా చేసేవారు ఇందులో అభ్యంతరం ఏమీ లేదు.

١٢٨٦ - [ ٣٣ ] ( صحيح ) (٤٠١/١)

وَعَنْ ثَوْبَانَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِنَّ هَذَا السَّهْرَ جُهْدٌ وَثِقْلٌ فَإِذَا أَوْتَرَ أَحَدُكُمْ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ. فَإِنْ قَامَ مِنَ اللَّيْلِ وَإِلَّا كَانَتَا لَهُ". رَوَاهُ الدَّارِمِيُّ.

1286. (33) [1/401-దృఢం]

సౌ'బాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి మేల్కొని ఉండటం చాలా కష్టం. మీలో ఎవరైనా విత్ర్ చదివితే, మరో రెండు రకా'తులు చదువు కోవాలి. ఒకవేళ రాత్రి మేల్కొని తహజ్జుద్ చదువుకుంటే మంచిదే. లేకపోతే ఈ రెండు రకా'తులు తహజ్జుద్‌కు బదులు సరిపోతాయి. వాటివల్ల తహజ్జుద్ పుణ్యం లభిస్తుంది."[322] (ఇబ్నె మాజహ్)

١٢٨٧ - [ ٣٤ ] ( حسن ) (٤٠١/١)

وَعَنْ أَبِي أُمَامَةَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْهِمَا بَعْدَ الْوِتْرِوَهُوَ جَالِسٌ يَقْرَأُ فِيْهِمَا (إِذَا زُلْزِلَتِ-٩٩) وَ(قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ-١٠٩) رَوَاهُ أَحْمَدُ .

1287. (34) [1/401-ప్రామాణికం]

అబూ ఉమామ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ తరువాత రెండు రకాతులు కూర్చొని చదివేవారు. అందులో సూరహ్ 'జిల్'జాల్ (99), సూరహ్ కాఫిరూన్ (109) చదివేవారు. (అ'హ్మద్)

=====

## ٣٦ - بَابُ الْقُنُوْتِ

## 36. దు'ఆయె ఖునూత్

ఈ పదం గురించి అనేక అర్థాలు ఉన్నాయి. దు'ఆ చేయడం, మౌనంగా ఉండటం, విధేయత చూపడం, నమా 'జులో నిలబడటం, అల్లాహ్ ఆదేశం: "అల్లాహ్ ముందు నిశ్శబ్దంగా నిలబడండి." మరోచోట, "ఆమె అల్లాహ్ విధేయు రాలు." అన్నిటి కంటే ఉత్తమమైన నమా'జు ఖియామ్ దీర్ఘంగా ఉన్నదే. ఇక్కడ ఖునూత్ అంటే ప్రత్యేక దు'ఆ. దీన్ని విత్ర్ నమా'జులో లేదా ఫజ్ర్ నమా'జులో లేదా కష్టాల నుండి గట్టెక్కడానికి చదవడం జరుగుతుంది.

దు'ఆయె ఖునూత్ చదవటం తప్పనిసరి కాదు. కాని అభిలషణీయం. దీన్ని చివరి రకాతులో రుకూ'కు ముందు, రుకూ' తర్వాత చదవవచ్చును. అయితే రుకూ తర్వాత చదవడం ఉత్తమం.

అనస్ (ర) కథనం: ప్రవక్త (స), అబూ బకర్, 'ఉమర్ (ర) రుకూ' తర్వాత ఖునూత్ చదివేవారు, ప్రజలు రుకూ' పొందాలని.

'అవ్వామ్ బిన్'హమ్'జహ్ కథనం: నేను అబూ 'ఉస్మాన్ నహ్దీను ఉదయం ఖునూత్ గురించి అడిగాను. దానికి అతను, "రుకూ' తరువాత,' అని అన్నారు. 'ఎవరినుండి సేకరించారు,' అని అడిగాను. దానికి అతను, 'అబూ బకర్, 'ఉమర్, 'ఉస్మా'న్‌ల నుండి,' అని అన్నారు.

ఇబ్నె సీరీన్ కథనం: 'ఉమర్ పరిపాలనా కాలంలో 'ఉబై (ర) ప్రజలకు తరావీహ్ నమా'జు చదివించేవారు. సగం రమ'దాన్ అయిన తరువాత రుకూ' తరువాత బిగ్గరగా ఖునూత్ చదివేవారు.

'అబ్దుర్ర'హ్మాన్ కథనం: 'అలీ (ర) విత్ర్‌లో రుకూ' తర్వాత ఖునూత్ చదివేవారు. ఇబ్రాహీమ్ నఖ్యీ' కథనం: అస్వద్ కోసం నేను ఖుర్ఆన్ పట్టుకొని ఉండేవాడ్ని. అతను అనా రోగ్యంగా ఉండేవారు. విత్ర్ మూడవ రకా'త్ రుకూ' నుండి లేచిన తర్వాత ఖునూత్ చదివేవారు.

అస్వద్ కథనం: 'ఉమర్ (ర) విత్ర్‌లో రుకూ'కు ముందు ఖునూత్ చదివేవారు. మరో ఉల్లేఖనంలో ఖిరాఅత్ తర్వాత రుకూ'కు ముందు ఖునూత్ చదివే వారని ఉంది.

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ షద్దాద్ కథనం: నేను 'ఉమర్, 'అలీ, అబూ మూసాల వెనుక నమా'జు చదివాను. వీరు ఉదయం నమా'జులో రుకూ'కు ముందు ఖునూత్ చదివారు.

'హుమైదీ కథనం: 'నేను అనస్‌ను ఖునూత్ రుకూ'కు ముందా లేక తరువాతనా?' అని అడిగాను. దానికి అతను "మేము రుకూ'కు ముందు, రుకూ' తర్వాత కూడా చదివే వాళ్ళం. అయితే అస్వద్ రుకూ'కు ముందు ఖునూత్ చదివారు.' అదేవిధంగా అ'హ్మద్‌ను 'ఖునూత్ రుకూ'కు ముందా లేక తర్వాతనా?' అని, ఇంకా 'ఖునూత్‌లో చేతులు ఎత్తాలా లేక ఎత్తకూడదా?' అని అడగటం జరిగింది. దానికి

322) వివరణ-1286: ఈ 'హదీసు'ద్వారా ఒకవేళ ఎవరైనా తహజ్జుద్ నమా'జుకు లేవలేకపోతే, విత్ర్ తరువాత రెండు రకాతులు చదువుకోవాలి. వాటివల్ల అతనికి తహజ్జుద్ పుణ్యం లభిస్తుంది.